మార్కెట్‌లో పార్కింగ్ వివాదం

- గేట్లకు తాళాలు వేసిన వ్యాపారస్తులు
- ఆందోళన చేసిన మాంసం విక్రయదారులు
- అసోసియేషన్ నాయకులతో మాట్లాడి సర్దిచెప్పిన మేయర్ అనిల్‌కుమార్


మార్కెట్ అసోసియేషన్ నాయకులు, వ్యాపారస్తులతో మాట్లాడుతున్న మేయర్, అధికారులు

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని మున్సిపల్ కూరగాయల మార్కెట్‌లో వెజిటబుల్ వ్యాపారస్తులు, మాంసం విక్రయదారుల మధ్య పార్కింగ్ వివాదం ఏర్పడింది. బుధవారం చికెన్ సెంటర్ల దగ్గర ఉన్న గేటును వెజిటబుల్ వ్యాపారస్తులు మూసివేయడంతో, గేటు ముందు మాంసం విక్రయదారులు ఆందోళన చేపట్టారు. విషయం తెలిసిన నగర మేయర్ అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్, వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు ఇరువర్గాల వ్యాపారులు, అసోసియేషన్ నాయకులతో చర్చించి పరిస్థితి సద్దుమణిగేలా చేశారు. మార్కెట్ ఎదుట రోడ్లపై వెజిటబుల్‌కు చెందిన భారీ వాహనాలు మాంసం విక్రయదుకాణాలకు వెళ్లే రోడ్డుకు అడ్డుగా పార్కింగ్ చేసి ఉంటున్నాయని, ఈ వాహనాలను తొలగించాలని కోరినందుకు వెజిటబుల్ మార్కెట్ వ్యాపారస్తులు గేట్లను మూసి ఇబ్బందులు సృష్టించారని ఆరోపించారు. మాంసం విక్రయదారులే రోడ్డుపై దుకాణాలు పెట్టి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారని వెజిటబుల్ వ్యాపారస్తులు ఆరోపించారు. రోడ్డుపైకి దుకాణాలు పెట్టకుండా వెనక్కి జరగాలని, అలాగే మార్కెట్ ఎదుట ఉదయం 8గంటలు దాటిన తర్వాత పార్కింగ్ చేసి ఉన్న వాహనాలకు జరిమానా విధిస్తామని సీఐ స్పష్టం చేశారు. కేటాయించిన స్థలంలోనే వ్యాపారం నిర్వహించాలని, మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని వ్యాపారస్తులను నగర మేయర్ కోరారు. మరోసారి ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులను మేయర్ ఆదేశించారు.

క్లుప్తంగా

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత


బహుమతి అందిస్తున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛ భారత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, ఎస్సె రైటింగ్, డ్రాయింగ్, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బాహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఎంపీటీసీ రమేశ్, ఎంపీఓ ఫయాజ్‌అలీ, కార్యదర్శి కనకరాజ్, హెచ్‌ఎం బషీర్, ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామానికి చెందిన పక్షవాత బాధితుడు గొర్రె రవి కుటుంబానికి బుధవారం అమ్మ భగవాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు పెసరి శంకర్, శిరవేణ కిష్టయ్య, ఉరిమెట్ల లింగయ్య, పెసరి అఖిల్, తిప్పని స్వామి, కేసరి క్రాంతి, శేఖర్ ఉన్నారు.

నియామకం


శ్రీనివాస్

సుల్తానాబాద్‌రూరల్: పెరక కుల (పురగిరి క్షత్రియ) ఐక్యత పెరక కుల కార్పొరేషన్ సాధన సమితి పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన కందుల శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో అధికారులతో అభివృద్ధి పనులపై బుధవారం సమీక్ష నిర్వహించడానికి వచ్చిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు, సివిల్ కాంట్రాక్టర్ మారెపెల్లి నవీన్ వినతిపత్రం సమర్పించారు. రామగుండం బల్దియాలో తాను చేసిన అభివృద్ధి పనులకు గడిచిన రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్స్ చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతోపాటు చాలా మంది కాంట్రాక్టర్ల బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, చొరవ తీసుకొని బిల్లులు మంజూరు చేయించాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ స్థానిక సంస్థల కలెక్టర్ అరుణశ్రీని పరిశీలించాలని సూచించారు.

అక్టోబర్ 2న మెగా రక్తదాన శిబిరం


పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని పోలీసుశాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. వేల మంది రక్తదానం చేసేలా కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జీఎంకు సన్మానం


సన్మానిస్తున్న మసీద్ కమిటీ సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: ఇటీవల నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆర్జీ–2 ఏరియా జీఎం ఎల్వీ సూర్యనారాయణను బుధవారం యైటింక్లయిన్‌కాలనీ జామా మసీద్ కమిటీ సభ్యులు కలిసి సన్మానించారు. మసీద్ అధ్యక్షుడు అయాజుద్దీన్, ఉపాధ్యక్షుడు అక్రముద్దీన్, సెక్రెటరీ అథర్, కోశాధికారి సాబ్రి సభ్యులు ఎండీ ఇస్మాయిల్, నిజామీ, ఖలీల్, హుస్సేన్ పాల్గొన్నారు.

పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

గోదావరిఖని: ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ బుధవారం దేశ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. స్థానిక మార్కండేయకాలనీలో ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కుసుమ, మాజీమేయర్ రాజమణి, కార్పొరేటర్ దుబాసి లలిత పాల్గొన్నారు.

అవయవదానం.. ప్రాణదానంతో సమానం


సన్మానిస్తున్న జెడ్పీచైర్మన్ పుట్ట మధు

రామగిరి: అవయవదానం ప్రాణదానంతో సమానమని జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం మండలంలోని బేగంపేట్ గ్రామానికి చెందిన చెక్క శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు ఆయన అవయవాలను దానం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సన్మానించరు. శంకరయ్య కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, నాయకులు బుర్ర శంకర్, ఎల్లె రామ్మూర్తి, మ్యాదరబోయిన కుమార్‌స్వామి, గాజుల ప్రసాద్, దామెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రామగిరి: మండలంలోని బేగంపేట్ గ్రామానికి చెందిన సుద్దాల బాణమ్మ, బర్పటి శంకరమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను బుధవారం జెడ్పీచైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, బుర్ర శంకర్, మ్యాదరబోయిన కుమార్, గాజుల ప్రసాద్, కొండవేని ప్రభాకర్, దామెర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్/కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటకు చెందిన పలు పార్టీల నాయకులు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జంగిటి శ్రీనివాస్, గడ్డం అనిల్, మల్లెపూల శ్రీనివాస్, కుమార్, ఎర్ర రాజయ్య, గొర్రె ఓంకార్, నరిగె కొమురయ్య, శనిగరపు తిరుపతి ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, రైతు సమితి మండల కన్వీనర్ దేవయ్య, అద్దూరి నరేశ్, గడ్డం రఘుపతి, మాదాసు చందు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ఎలిగేడు: మండలం ర్యాకల్‌దేవుపల్లికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దుర్గం త్రిమూర్తి ప్రమాదవశాత్తు మరణించగా బీఆర్‌ఎస్ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులు బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందజేశారు. ఎంపీపీ స్రవంతి, జెడ్పీ వైస్‌చైర్ పర్సన్ రేణుక, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ విజయేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రేమలత ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రామగిరి: ఐసీడీఎస్‌కు బడ్జెట్‌ను పెంచడంతో పాటు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మంథని డివిజన్ పరిధిలోని 150మంది అంగన్‌వాడీ టీచర్లు, 100 మంది ఆయాలు ఆందోళనకు దిగారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ రాంచందర్ రావుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ యాప్‌లు పెట్టి పనిభారాన్ని పెంచిందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి, మెస్‌చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల ఆందోళనకు సీఐటీయూ నాయకులు సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీ టీచర్లు, బి.వనజారాణి, సీహెచ్.సులోచన, కె.క్రిష్ణకుమారి, భాగ్య, సుగుణ, సీఐటీయూ నాయకులు ఎండీ హమీద్ పాషా, ఎం.ప్రభాకర్ పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలి

గోదావరిఖనిటౌన్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న సెల్ఫ్ ఫైనాన్స్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని యూనివర్సిటీ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం కళాశాల ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు వై.ప్రసాద్, చెరుకు రవి, జి.రమేశ్‌రెడ్డి, అజీజ్, నార్లపురం అజయ్‌కుమార్, సావిత్రి, సల్మా, సుల్తానా, యాదయ్య పాల్గొన్నారు.

రైల్వే విద్యుత్ తీగలకు మరమ్మతు



ఓదెల: కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలో రైలు ప్రమాదాలు జరగకుండా మరమ్మతు చర్యలకు రైల్వేశాఖ శ్రీకారం చుట్టింది. కాగా బుధవారం కొలనూర్ రైల్వేస్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగ్ గేట్ వద్ద విద్యుత్ తీగలకు మరమ్మతు చేశారు.

సంక్షిప్త వార్తలు

✦ రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

గోదావరిఖని: పట్టణంలోని గాంధీనగర్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాల శ్రీకాంత్ అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. బైక్‌పై వెళ్తున్న శ్రీకాంత్‌ను మినీ ట్రక్కు ఢీకొనడంతో తల, ముఖం భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

✦ పార్లమెంట్‌లో బిల్లు రాకుంటే యుద్ధమే

మంథని: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పించకుంటే కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం చేయాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మంథని చందు అన్నారు. వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలని కొద్దిరోజులుగా మంథనిలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. దీక్షలో చందుతో పాటు మంథని మండల ప్రతినిధి లింగయ్య, నాయకులు సింగారపు సుధాకర్, కల్వల లక్ష్మణ్ ఉన్నారు.

✦ ప్రభుత్వ నిర్ణయం సరికాదు

పెద్దపల్లిరూరల్: సెలూన్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నాయీబ్రాహ్మణుల జీవనోపాధిని దెబ్బతీసేలా ఈ రంగంలో ఇతర కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం సరికాదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు పరమేశ్ అన్నారు. ప్రభుత్వం ఇతర కులస్తులకు ఉచిత కరెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా షాపులు బంద్ చేసి ఆందోళన చేస్తామన్నారు.

✦ ఎమ్మార్పీఎస్ దీక్షకు మద్దతు

గోదావరిఖనిటౌన్: ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని 12రోజులుగా స్థానిక కార్పొరేషన్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులకు బుధవారం బుడిగజంగాల, టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. టీడీపీ జిల్లా ఇన్‌చార్జి సత్యనారాయణ, బుడిగజంగాల నాయకులు తూర్పాటి సమ్మయ్య, నాయకులు పస్తం రాములు, గంధం సంపత్, మల్లయ్య, అంజయ్య, పావని, శేఖర్, ఎల్లయ్య, తిరుపతి పాల్గొన్నారు.

✦ విద్యార్థులకు షూ అందజేత

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుద్దినేని వెంకట్రావు జ్ఞాపకార్థం వారి కుమారుడైన పూర్వ విద్యార్థి బుద్దినేని సత్యనారాయణరావు–మంజుల దంపతులు విద్యార్థులకు షూ అందజేశారు.

నేడు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు చివరి గడువు

జ్యోతినగర్: ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గురువారం చివరి రోజు అవకాశం ఉందని, ఏఐ కోఆర్డినేటర్ల వద్ద ఉన్న 2023 ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తుల్లో తప్పుగా ఉన్న వాటిని సరిదిద్దుకోవాలని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వరరావు తెలిపారు.

✦ స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం

కాల్వశ్రీరాంపూర్: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పందిల్లలో బుధవారం మహిళలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. హైస్కూల్లో క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి అందించారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, సర్పంచులు లావణ్య, మల్లారెడ్డి, శ్యాం, రాజేశ్వరి, నాగార్జునరావు, కొమురయ్యగౌడ్ పాల్గొన్నారు.

✦ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఓదెల: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సత్తయ్య కోరారు. బుధవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ శ్రీధర్, ఐకేపీ ప్రతినిధి విజయ పాల్గొన్నారు.

✦ ఎంపిక పోటీలు ప్రారంభం

జూలపల్లి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల అవరణలో 17ఏళ్లలోపు విద్యార్థులకు మండల క్రీడా సమాఖ్య మండలి ఆధ్వర్యంలో బాలురకు ఎంపిక పోటీలను ఎంఈవో కవిత ప్రారంభించారు.

✦ సమ్మెబాట పట్టిన కార్మికులు

కమాన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించే వంట కార్మికులు బుధవారం నుంచి సమ్మెబాట పట్టారు. మిట్టపల్లి స్వప్న, జూబేదా, పోలుదాసరి మల్లేశ్వరి, పిడుగు వజ్రమ్మ, స్వరూప, పుష్ప పాల్గొన్నారు.

✦ మధ్యాహ్నకార్మికుల సమ్మెకు సంఘీభావం

రామగుండం: రామగుండం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరం సందర్శించిన కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.

✦ రంగవల్లుల పోటీలు

పెద్దపల్లిరూరల్: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి అందించారు. ఎంపీడీవో రాజు, ఎంపీవో సుదర్శన్, ఏపీఎం దివ్య, సర్పంచ్ చీకటి స్వరూప ఉన్నారు.

100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేయాలి

గోదావరిఖనిటౌన్: మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ చౌరస్తాలో 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేయాలని దళిత సామాజిక హక్కుల సమితి ఆధ్వర్యంలో బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు వినతిపత్రం అందజేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలుక ప్రసాద్, నాయకులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, మాతంగి శివ, రాజా, మామిడిపల్లి శ్రీనివాస్, కనుకుంట్ల రమేశ్, కదమండ శ్రీహరి, చిలుముల సంతోష్, గొట్టె రామరాజు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి పూజలు




రామగుండం: గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి మండపంలో గణనాథుడికి ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖర్‌శర్మ విశేష పూజలు చేశారు.

రాజేశ్‌కు అక్కినేని పాన్ అవార్డు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన నాగార్జున అభిమాన సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేటి రాజేశ్ అక్కినేని పాన్ ఇండియా అవార్డుకు ఎంపికైనట్లు ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఇండియా, (తెలుగు సినిమా వేదిక) అధ్యక్షుడు చైతన్య జంగ, విజయ్ వర్మ తెలిపారు. ఈనెల 20న రాత్రి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఆడిటోరియంలో నిర్వహించిన అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకల సందర్భంగా అభిమాన సంఘాల ఆధ్వర్యంలో రాజేశ్‌కు ఈ అవార్డు అందజేశారు.

వచ్చే ఎన్నికల్లో రాజ్యాధికారమే లక్ష్యం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: వచ్చే ఎన్నికల్లో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దామని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలో బుధవారం పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్‌ఎస్, కేంద్రంలోని బీజేపీ పాలకులు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు గుంజుతున్నారని, ఆ తర్వాత ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు ఎండీ రియాజ్, రవి, లక్ష్మి, స్వరూప, రాజమణి, మణెమ్మ, సారమ్మ, పిట్టల శివ, అశోక్, చంద్రయ్య, మల్లయ్య ఉన్నారు.

ప్రజలు మూఢనమ్మకాలు వీడాలి


మాట్లాడుతున్న సీఐ జగదీశ్

కాల్వశ్రీరాంపూర్: ప్రజలు మూఢనమ్మకాలు వీడాలని సుల్తానాబాద్ సీఐ జగదీశ్ అన్నారు. మండలంలోని మొట్లపల్లిలో పోలీసుల నేతృత్వంలో సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలు, చేతబడి, బాణామతి, ఆత్మహత్యల నివారణ, ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలను చైతన్య పరుస్తూ పోలీసు కళాజాత ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. బాలికలు, మహిళల రక్షణకు 'షీ టీమ్స్' ఉన్నాయని డయల్ 100 అభయ యాప్ ఉందని వివరించారు. కాల్వశ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్, సర్పంచ్ గోనె శ్యాం, ఎంపీటీసీ బొల్లమల్ల కౌసల్య, ఉపసర్పంచు రాందేని మల్లేశ్, పోలీసు సిబ్బంది అశోక్, విశ్వనాథ్, మనోజ్, సుమన్ పాల్గొన్నారు.

మండలానికి భగీరథ నీటి సరఫరా నిలిపివేత


పైప్‌లైన్ నిర్మాణ సైట్‌ను పరిశీలిస్తున్న ఈఈ

ధర్మారం: మండలంవ్యాప్తంగా నేటి నుంచి దాదాపు 15 రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ జగిత్యాల డివిజన్ ఈఈ శేఖర్‌రెడ్డి తెలిపారు. మండలం కేంద్రం శివారులో నిర్మించిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు మండలంలోని నంది మేడారం రిజర్వాయర్ నుంచి వాటర్ సరఫరా చేసే పైప్‌లైన్ షిఫ్టింగ్ చేస్తున్న క్రమంలో నీటి సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా బుధవారం సాయంత్రం ఈఈతోపాటు ఇంజనీరింగ్ అధికారులు కొత్తగా నిర్మించే సైట్‌ను పరిశీలించారు. ఆయా గ్రామాల సర్పంచులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు.

రోజూ 50లక్షల లీటర్ల నీటి సరఫరా..

మండలంలోని 29 గ్రామపంచాయతీలకు రోజూ 50లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం పైప్‌లైన్ షిఫ్టింగ్ కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయడంతో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు సమస్య తలెత్తవచ్చు. ఇప్పటికే స్థానిక ఎంపీడీవో జయశీల మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులకు ఆదేశాలు జారీ చేశారు.

లక్ష్య సాధనకు కృషిచేయాలి


మాట్లాడుతున్న సీఐ సురేశ్‌గౌడ్

రామగుండం: ప్రతీ విద్యార్థి లక్ష్యసాధన దిశగా పాటుపడాలని, అనుకున్న లక్ష్యం పూర్తయ్యే వరకు ఏకాగ్రతతో చదువుపై శ్రద్ధ వహించాలని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ బుర్ర సురేశ్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం కుందనపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఆర్పీఎఫ్ రైజింగ్ డేను పురస్కరించుకొని విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, ఆర్పీఎఫ్ ఎస్సై బి.సాయికుమారి, ఏఎస్సై శంకర్‌రెడ్డి, సిబ్బంది ఐలయ్య, లలిత్, లోకేంద్ర, దినేశ్ ఉన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు


ఏర్పాట్లపై చర్చిస్తున్న సీఐ, అధికారులు

పెద్దపల్లిరూరల్: గణేశ్ నవరాత్రోత్సవాల తర్వాత విగ్రహమూర్తులను నిమజ్జనం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై పోలీసు, మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. సీఐ అనిల్ కుమార్‌తో పాటు మున్సిపల్ అధికారులు బుధవారం పెద్దపల్లి అయ్యప్ప ఆలయం వద్ద పరిశీలించారు. ప్రగతినగర్ నుంచి అమర్‌నగర్, మసీద్, జెండా చౌరస్తా వరకు అధికారులతో కలిసి రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, పెద్దపల్లి ఎస్సై మహేందర్‌యాదవ్, పోలీస్, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'విద్యారంగాన్ని విస్మరిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం'

గోదావరిఖనిటౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో విద్యారంగ వ్యవస్థ నిర్వీర్యం అవుతోందని, విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో ఏఐఎస్‌ఎఫ్ పెద్దపల్లి జిల్లా నిర్మాణ మహాసభను బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో విద్యావ్యవస్థకు న్యాయం చేయలేని సీఎంను ఓడించి రాబోయే ఎన్నికల్లో విద్యార్థులు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలసాని లెనిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సహాయ కార్యదర్శి గోషిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి జోనల్‌స్థాయి క్రీడలు

మంథని: మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం నుంచి మూడురోజుల పాటు జోనల్‌స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 14, 17ఏళ్ల బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారన్నారు. 22న 14, 17ఏళ్ల బాలురకు కబడ్డీ, వాలీబాల్, 23న బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయని వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

ప్రభుత్వాసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


కార్మికులతో సంఘం నాయకులు

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆసుపత్రి ఆవరణలో సమావేశమయ్యారు. నాయకులు అశోక్, జ్యోతి ఉన్నారు.

నూతన కార్యవర్గం..

జిల్లా ఆసుపత్రి నూతన కార్యవర్గాన్ని బుధవారం ఖరారు చేసినట్టు ముత్యంరావు తెలిపారు. గౌరవాధ్యక్షురాలిగా జ్యోతి, అధ్యక్షుడిగా క్యాతం శివ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, కోశాధికారిగా సతీశ్, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, రేణుక, రాజన్న, శ్రీనివాస్, ఠాగూర్ వనజ, సహాయ కార్యదర్శులుగా విజయ, నాగేంద్ర, అర్షద్, లావణ్య, చంద్రయ్య, కనకమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి


మెడల్ ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్

సుల్తానాబాద్: క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్ 14, 17 బాలబాలికల విభాగంలో పరుగు పందెం, డిస్కస్ త్రో, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. విజేతలకు మెడల్స్ అందజేసి సత్కరించారు. ప్రభాకర్‌రావు, ఎస్‌జీఎఫ్ మండల సెక్రటరీ దాసరి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.